పనుల్లో నాణ్యత పాటించాలి

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- అధికారులతో సమీక్షా సమావేశం

జగిత్యాల, డిసెంబర్ 20: జిల్లాలో ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఈఈ, డీఈ, ఏఈలతో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ, అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఉండాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యతను పంచాయతీరాజ్ డీఈ, ఏఈ స్వయంగా వెళ్లి పరిశీలించాలన్నారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా జనవరి చివరిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతకు మారుపేరుగా జగిత్యాల పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం పని చేయాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో రఘువరణ్, పంచాయతీరాజ్ ఈఈ రహమాన్, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న దావ వసంత

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఇటీవల గోదావరిఖనిలో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి సెస్టో బాల్ ఎంపిక పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు. ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు పంజాబ్‌లోని దూరి జిల్లాలో జరిగిన 2వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు భాను వర్ష, మధుకీర్తన, ప్రీతం కృష్ణను ఆమె అభినందించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ, విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం జిల్లాకే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రఘువరణ్, జడ్పీటీసీ నాగం భూమయ్య, పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, మౌనికారావు, అజిత, రజిత, పీఈటీలు గౌతమ్, సుభాష్, నిఖిల్ పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల, డిసెంబర్ 20: జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత–సురేశ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జడ్పీ చైర్‌పర్సన్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు బండారి లక్ష్మీ నారాయణ, మానాల కిషన్, నీలం దశరథ్ రెడ్డి, అల్లాల ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కృతజ్ఞత సభను జయప్రదం చేయాలి

బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల రూరల్, డిసెంబర్ 20: కోరుట్ల ఎమ్మెల్యేగా డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు త్వరలో కృతజ్ఞత, అభినంద సభను నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని, అందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, అదే విధంగా భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులతో చర్చించారు. సమావేశంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, కోరుట్ల పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు దారిశెట్టి రాజేశ్, రమేశ్, నేమూరి సత్యనారాయణ, గడ్డం మీది పవన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన పెన్షనర్స్ అసోషియేషన్

మంత్రులను కలిసిన పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లాల నాయకులు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 20: రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖల మంత్రిగా శ్రీధర్‌బాబు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా ప్రతినిధులతో హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రుల దృష్టి తీసుకెళ్లగా మంత్రులు సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీతా రావు, జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు ఎండీ యాకూబ్, హైదరాబాద్ అధ్యక్షుడు హెచ్ రాములు, కరీంనగర్ అధ్యక్షుడు కేశవ రెడ్డి, కార్యదర్శి ఎలదాసరి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గణిత సెమినార్‌కు ఉపాధ్యాయుడి ఎంపిక

కోరుట్ల రూరల్, డిసెంబర్ 20: ఈ నెల 22న జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి గణిత సెమినార్‌కు కోరుట్ల పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు చౌడారపు రాంప్రసాద్ ఎంపికయ్యారు. 21వ శతాబ్దంలో గణిత ఉపాధ్యాయులు వినూత్న పద్ధతుల ద్వారా బోధన అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని రాంప్రసాద్ సమర్పించారు. ప్రస్తుతం ఆయన నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. రాష్ట్ర స్థాయి సెమినార్‌కు కోరుట్ల వాసి ఎంపిక కావడంపై జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, కోరుట్ల, కథలాపూర్, రాయికల్, మల్లాపూర్ మండలాల విద్యాధికారులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారానికే వేదిక

కోరుట్ల రూరల్, డిసెంబర్ 20: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం వేదికను నిర్వహిస్తున్నట్లు, వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎఫ్‌ఏసీ, టెక్నికల్ మెంబర్ రామకృష్ణ అన్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్డులో గల విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (లోకల్ కోర్టు)ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ బిల్లుల్లో పొరపాట్లు, కేటగిరీల మార్పు, నూతన విద్యుత్ కనెక్షన్లు తదితర వాటిపై వచ్చిన విజ్ఞప్తులు, ఇతరాత్ర ఫిర్యాదులను పరిష్కరించారు. వినియోగదారులు విద్యుత్ సంస్థకు సకాలంలో బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వేదిక సభ్యులు కిషన్, రాజాగౌడ్, లక్ష్మణ్, వసంతరావు, ఆంజనేయులు, మనోహర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

నాచుపల్లిలో ఉద్యానవన పంటల పరిశీలన

మల్యాల (కొడిమ్యాల), డిసెంబర్ 20: నాచుపల్లి గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు మామిడితోటలను కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పీ సీఈవో రఘువరణ్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతుల వివరాలు వారు సాగు చేసిన విస్తీర్ణం, పండ్ల రకాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎల్‌పీవో శంకర్, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో ప్రవీణ్, ఏపీవో సతీశ్, టీఏలు భువన్, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

జగిత్యాల రూరల్, డిసెంబర్ 20: జిల్లా కేంద్రంలోని 6వ వార్డులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొని షోషణ్ అభియాన్ పథకం ఉపయోగాల గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో సీడీపీవో వీరలక్ష్మి, మున్సిపాల్ కమిషనర్, మెప్మా సిబ్బంది, జిల్లా కో ఆర్డినేటర్, పోషణ్ అభియాన్ అధికారులు, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి, డిసెంబర్ 20: మండల కేంద్రంతో పాటు నామాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎల్‌ఈడీ స్క్రీన్‌పై వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, సర్పంచులు శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, ఉప సర్పంచులు సాగర్‌రావు, సంతోష్, కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, తిరుపతి, ఆరోగ్య మిత్ర శంకర్, బీజేపీ మండలాధ్యక్షుడు గంగుల కొమురెల్లి, యూత్ అధ్యక్షుడు కిశోర్, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైద్య పరీక్షలు

మల్యాల (కొడిమ్యాల), డిసెంబర్ 20: కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థియ శాఖ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యులు పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను సైతం అందజేశారు. ఆరోగ్యకరమైన అలవాట్ల కోసం వైద్యబృందం పలు మెళకువలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైద్యులు మహేశ్, ప్రిన్సిపాల్ సంజీవ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తిరుపతి, ఏఎన్‌ఎం సరిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్లుల్లలో ఇసుక డంపుల సీజ్

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 20: మెట్‌పల్లి మండలం వెల్లుల్లలో ఇసుక డంపులను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ చిరంజీవి తెలిపారు. బుధవారం ఏఎస్‌ఐ అన్వర్, రెవెన్యూ సిబ్బంది రాజ్‌కుమార్‌తో కలిసి దాడులు నిర్వహించగా, అక్రమంగా నిలువ ఉంచిన 20 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను గుర్తించినట్లు పేర్కొన్నారు.

బస్సులు అదనంగా నడుపాలని వినతి

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 20: మెట్లచిట్టాపూర్ రూట్‌లో అదనంగా బస్సు ట్రిప్పులు నడపాలని మెట్లచిట్టాపూర్, విట్టంపేట సర్పంచులు బద్దం శేఖర్‌రెడ్డి, ఆకుల రాజరెడ్డి బుధవారం మెట్‌పల్లి ఆర్టీసీ డీఎం వేదవతికి వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ మార్గంలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నాలుగు ట్రిప్పులు నడిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్పీడీసీఎల్ సీఎండీని కలిసిన నాయకులు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20 : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డిని వరంగల్ విద్యుత్ భవన్‌లో బుధవారం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధ కంపెనీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కంపెనీ పరిధిలో ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారంలో యూనియన్ సహకారం ఉంటుందని తెలిపారు. సీఎండీని కలిసిన వారిలో జగిత్యాలకు చెందిన కంపెనీ అధ్యక్షుడు గాండ్ల ఆంజనేయులు, కార్యదర్శి ఎం ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరాజు, వరంగల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి ఎల్ శ్రీనివాస్, పూర్ణాచారి, ట్రెజరరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల డైరీ ఆవిష్కరణ

మెట్‌పల్లి, డిసెంబర్ 20 : మెట్‌పల్లి మున్సిఫ్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో 2024 సంవత్సర డైరీని బుధవారం ఆవిష్కరించారు. సివిల్, క్రిమినల్ సెక్షన్లు, కోర్టు ఫీజుల వివరాలు ఈ డైరీలో పొందు పరిచామని లింబాద్రి పేర్కొన్నారు. ఇక్కడ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఒజ్జెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, గజెల్లి రాందాస్, నల్ల రాజేందర్, రాంబాబు, రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ జన్మదిన వేడుకలు

మేడిపల్లి, డిసెంబర్ 20 : భీమారం మండలం గోవిందారంలో బుధవారం సర్పంచ్ కరండ్ల మధూకర్ జన్మదిన వేడుకలు గోల్డెన్, హిందూవాహిని యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సర్పంచ్‌కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

పెగడపల్లిలో 2.20 లక్షల క్వింటాళ్లు, కథలాపూర్‌లో 1.15 లక్షల క్వింటాళ్ల కొనుగోలు

పెగడపల్లి, డిసెంబర్ 20: మండలంలోని 30 కొనుగోలు కేం ద్రాల ద్వారా 2.20 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించి 90 శాతం మంది రైతుల ఖాతాల్లో నగదు జమచేశామని అధికారులు తెలిపారు. పెగడపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలోని 10 సెంటర్ల నుం చి 1.05 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేశామని చైర్మన్ వోరుగంటి రమణారావు, సీఈవో తడ్కమద్ద గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో 8 కేంద్రాల ద్వారా 43500 వేల క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు ఏపీఎం డీ సమత వెల్లడించారు. నంచర్ల సింగిల్ విండో పరిధిలో 8 కేంద్రాల ద్వారా 44 వేల క్వింటాళ్ల కొనుగోలు చేసినట్లు విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, సీఈవో రౌతు మధుకర్ తెలిపారు. అలాగే నందగిరి సొసైటీ పరిధిలోని 4 కేంద్రాల నుంచి 27500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు సంఘ చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, సీఈవో రవీందర్‌రెడ్డి వివరించారు.

కథలాపూర్, డిశంబర్ 20 : ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 11 కొనుగోలు కేంద్రాల ద్వారా లక్షా 15వేల 230 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఏపీఎం నరహరి బుధవారం తెలిపారు. అంబారిపేటలో 9367.6 క్వింటాళ్లు, బొమ్మెనలో 8156 క్వింటాళ్లు, భూషణ్‌రావుపేటలో 9200.6, చింతకుంటలో 7306.8, దులూరులో 10445.6, కథలాపూర్‌లో 12835.6 , పెగ్గెర్లలో 9077.6, పోతారంలో 14808, సిరికొండలో 8290 , తక్కళ్లపెల్లిలో 10500 క్వింటాళ్లు, తాండ్రియాలో 15242 క్వింటాళ్లు వడ్లు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

పెగడపల్లి: ధాన్యాన్ని లోడ్ చేస్తున్న హమాలీలు

అథ్లెటిక్స్‌కు క్రీడాకారుల ఎంపిక

ప్రశంసా పత్రాలతో క్రీడాకారులు

మెట్‌పల్లి, డిసెంబర్ 20: నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ గుజరాత్‌లో జరిగే పోటీలకు అండర్–14,16 విభాగాల్లో క్రీడాకారుల ఎంపిక కోసం జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మెట్‌పల్లి అంబేద్కర్ మినీ స్టేడియంలో పోటీలు నిర్వహించారు. 550 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో బాలబాలికలకు లాంగ్ జంప్, షార్ట్‌పుట్ పోటీలు నిర్వహించగా ప్రతిభ చూపిన పలువురిని నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలకు ఎంపిక చేశారు. అంతకుముందు ఈ పోటీలను అథ్లెటిక్స్ విభాగం రాష్ట్ర పరిశీలకులు రాజాగౌడ్, జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి ప్రారంభించారు. ఇక్కడ రిటైర్డ్ పీడీ ఆల్ రౌండర్ గంగాధర్, పీఈటీ కొమురయ్య, రమేశ్, శంకర్, కార్తీక్, రాందాస్, అంజయ్య, ఉన్నారు.

ఘనంగా మల్లన్నపేట మల్లన్న జాతర

బోనాలతో మొక్కులు చెల్లించుకునేందుకు వెళ్తున్న భక్తులు

గొల్లపల్లి, డిసెంబర్ 20: మల్లన్నపేట మల్లన్న జాతర షష్టి ఉత్సవాల్లో భాగంగా ఏడు వారాల పాటు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి బుధవారం 12 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి భక్తులు క్యూలో బారులు తీరారు. బోనంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పట్నాలు వేసి కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్స్ జడ్జి నారాయణ స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ ట్రస్టీ ఫౌండర్ కొండూరి శాంతయ్య తెలిపారు. బుధవారం ఆలయానికి రూ. 57,970 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

జాతీయ పర్యావరణ పరిరక్షణ ముగింపు వారోత్సవాలు

కోరుట్ల రూరల్, డిసెంబర్ 20: జాతీయ పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ నెల 14 నుంచి 20 వరకు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, ముగ్గుల పోటీ, గోరింటాకు, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. సంప్రదాయేతర ఇంధన వనరులు ఉపయోగించిన వాహనదారులు, సోలార్ వాటర్ హీటర్, సౌర విద్యుత్ కలిగిన శివసాయి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బోగ శంకర్‌ను విద్యార్థినులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు భూపతి, ఉపాధ్యాయులు నాగరాజు, కృష్ణమోహన్, లక్ష్మీనారాయణ, మోహన్‌ప్రసాద్, లక్ష్మి, కిష్టయ్య, వేణు, దివ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ బకాయిలు చెల్లించాలి

కోరుట్ల రూరల్, డిసెంబర్ 20: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని టీఆర్టీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గంగుల రణధీర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు, పీఆర్సీ బకాయిలు, ఈఎల్‌ఎస్ సరెండర్, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, మెడికల్ రీయింర్స్‌మెంట్ తదితర బిల్లులను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సతీశ్‌గౌడ్, రాజ్‌కుమార్, పవన్‌కుమార్, లక్ష్మీకాంతం, మూర్తి, భూమేశ్వర్, రాంప్రసాద్, సత్యనారాయణ, రాజేందర్ పాల్గొన్నారు.

ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం కోరుతూ వినతి

మల్యాల, డిసెంబర్ 20: మల్యాల ఎంపీపీ మిట్టపల్లి విమలపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ మండలంలోని పది మంది ఎంపీటీసీ సభ్యులు జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తికి వినతిపత్రంను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు మొక్కుల చెల్లింపు

కోరుట్ల రూరల్, డిసెంబర్ 20: కోరుట్ల ఎమ్మెల్యేగా డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపొందడంపై బీఆర్‌ఎస్ నాయకులు వెంకన్నకు మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం తిరుమల తిరుపతిలోని వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు కోరుట్ల మండలం జోగిన్‌పల్లి గ్రామస్తులు. స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు 50 మంది ప్రత్యేక బస్సులో గ్రామం నుంచి బయలుదేరారు. స్వామి వారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించిన వారిలో నాయకులు రాజనర్సయ్య, బుచ్చిరెడ్డి, దేవారెడ్డి, నరేశ్, రమేశ్, శేఖర్, నారాయణ, రాజేశ్, దేవయ్య, లక్ష్మారెడ్డి, స్వామిరెడ్డి, లక్ష్మణ్, అంబేద్కర్, వినీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ కంప్యూటర్ శిక్షణ తరగతుల పరిశీలన

కథలాపూర్, డిసెంబర్ 20: మండల కేంద్రంలోని కేజీబీవీలో నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారి హేమశ్రీ, గౌతమి బుధవారం పరిశీలించారు. బేటీ బచావో బేటీ పడావో పథకాల్లో భాగంగా కంప్యూటర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తుండగా, ఏ విధంగా శిక్షణ ఇస్తున్నారనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బాలికల హక్కులు, అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, స్పెషల్ ఆఫీసర్ రాజకళ తదితరులు పాల్గొన్నారు.

గన్నీ సంచులు దహనం చేసిన ఒకరిపై కేసు

సారంగాపూర్, డిసెంబర్ 20: బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో బీర్‌పూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గన్నీ సంచులను కాల్చి వేసిన సురివి సంతోష్‌రావుపై సంఘ సభ్యుల ఫిర్యాదుతో బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గౌతమ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, తుంగూర్ గ్రామానికి చెందిన సురివి సంతోష్ రావు కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఆరబెట్టాడు. తన ధాన్యాన్ని తూకం వేయడం లేదని మంగళవారం రాత్రి సిబ్బందితో ఆగ్రహం వ్యక్తం చేస్తూ 600 ఖాళీ గన్నీ సంచులకు నిప్పుపెట్టడంతో దగ్ధమైనట్లు పేర్కొన్నారు. సహకార సంఘ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాస్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

సారంగాపూర్‌లో యువతి అదృశ్యం

సారంగాపూర్, డిసెంబర్ 20: మండలకేంద్రానికి చెందిన 18 సంవత్సరాల యువతి అదృశ్యమైనట్లు బుధవారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన యువతి మంగళవారం మధ్యాహ్నం వరకు ఇంటి వద్దే ఉందని, సాయంత్రం తన తల్లి కూలీ పనికి వెళ్లి ఇంటికి వచ్చేసరికి యువతి కపించలేదని అన్నారు. గ్రామంలో, బంధువుల ఇండ్లలో గాలించిన సమాచారం దొరకలేదు. దీంతో యువతి తల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌజ్ అధికారి రవీందర్ పేర్కొన్నారు.

పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి, డిసెంబర్ 20: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పూదరి రామగౌడ్ అన్నారు. బుధవారం మెట్‌పల్లి పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేస్తుందని, వంద రోజుల్లో మిగతా నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అందె మారుతి బాపూజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, నాయకులు రమేశ్, సురేశ్, ముఖీం, డీ శేఖర్ పాల్గొన్నారు.

రైస్ మిల్లుల్లో అధికారుల తనిఖీ

- 56,300 క్వింటాళ్ల ధాన్యం లేనట్టుగా గుర్తింపు..?
- దీని విలువ రూ.12 కోట్లు ఉంటుందని అంచనా

జగిత్యాల, డిసెంబర్ 20: జిల్లాలోని కోరుట్ల, కథలాపూర్ మండలాల్లోని ఓ మూడు రైస్‌మిల్లుల్లో విజిలెన్స్, సివిల్ సప్లయ్ అధికారుల బుధవారం తనిఖీ చేశారు. ఈ రైస్‌మిల్లుల్లో దాదాపు 1000 ట్రక్కుల ధాన్యం నిల్వలు లేనట్టుగా గుర్తించారు. సీఎంఆర్‌కు చెల్లించాల్సిన ధాన్యంలో తక్కువ ఉన్నట్లుగా గుర్తించారు. వీటి విలువ రూ.12కోట్ల ఉంటుందని సమాచారం. మూడు రైస్ మిల్లుల్లో కొత్త సురేశ్‌కు చెందిన రైస్ మిల్లులో 33,297 క్వింటాళ్లు, మరో రైస్ మిల్లులో 18,480, ఇంకో రైస్‌మిల్లులో 5,184 క్వింటాళ్ల ధాన్యం తక్కువగా ఉన్నట్లు అంచనా వేశారు. ఈ ధాన్యం నిల్వలపై ఉన్నతాధికారులకు తుది నివేదిక అందజేసినట్లు తెలిసింది. ఈ విషయమై అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించగా, పూర్తి సమాచారం ఇవ్వలేదు.

నాయబ్ తహసీల్దార్‌గా విష్ణువర్ధన్

పెగడపల్లి, డిసెంబర్ 20: మండల నాయబ్ తహసీల్దార్‌గా శ్రీపెరంబదూర్ విష్ణువర్ధన్ నియమితులయ్యారు. ఇక్కడ పని చేసిన నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్ ధర్మపురికి బదిలీ కాగా, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి పీఏగా పని చేసిన విష్ణువర్ధన్ పెగడపల్లికి వచ్చారు. బుధవారం తహసీల్దార్‌గా ఎంఏ ఫారూఖ్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అధికారులు ఆంజనేయులు, శ్రీనివాస్, అనిల్, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

క్రికెట్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని..

జగిత్యాల రూరల్, డిసెంబర్ 20: కండ్లపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని శ్రీమణి అండర్–17 క్రికెట్ బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగసుధ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని శ్రీమణిని పాఠశాల ప్రిన్సిపాల్ నాగసుధ, పీడీ వినీత్, అజీమ్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

సారంగాపూర్, డిసెంబర్ 20: మండల కేంద్రంలో కిశోర బాలికలకు కరీంనగర్‌లోని దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలరింగ్‌లో శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేశ్ మాట్లాడుతూ, 14, 15 సంవత్సరాల కిశోర బాలికలు కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, 45 రోజుల పాటు శిక్షణ ఉంటుందని, అనంతరం ఉపాధి పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో సీడీపీఓ వాణిశ్రీ, ఎంపీడీవో రాజేందర్, జిల్లా మేనేజర్ సునంద, సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి, నాయకపుగూడెం సర్పంచ్ రాజేశ్వరి, ఉప సర్పంచ్ ఏలూరి గంగారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లత, శైలజ, నీలిమ, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

సారంగాపూర్, డిసెంబర్ 20: లక్ష్మీదేవిపల్లి గ్రామంలో దాసాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు, దాతలు తమ వంతుగా విరాళాలు అందజేస్తున్నారు. గ్రామంలో ఉన్న పాత ఆలయ స్థానంలో నూతనంగా ఆలయాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం గ్రామంలోని ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమవంతుగా రూ.50వేలను అర్చకుడు మానేరు గంగాధర్‌కు విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు శిక్షణ

పెగడపల్లి, డిసెంబర్ 20: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీఎల్‌వోలకు రెవెన్యూ అధికారులు శిక్షణ ఇచ్చారు. మాస్టర్ ట్రైనర్లు వెంకటరమణ, జనార్దన్ ఫాం–6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు ఫాం–7 ద్వారా మరణించిన వారు, వలసవెళ్లిన వారి ఓట్ల తొలగింపు, ఫాం–8 ద్వారా ఓటర్ల బదిలీ తదితర అంశాలను వివరించారు. జనవరి5 వ తేదీ వరకు 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని తహసీల్దార్‌గా ఎం.ఏ.ఫరూఖ్ సూచించారు. డీటీ విష్ణువర్ధన్ ఆర్ఐలు శ్రీనివాస్, అనిల్ ఉన్నారు.

మల్యాలలో..

మల్యాల, డిసెంబర్ 20: మండల కేంద్రంలోని రైతు వేదికలో పోలింగ్ బూత్ లెవల్ అధికారులకు తహసీల్దార్ మునీందర్ నేతృత్వంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అసెంబ్లీ స్థాయి మల్టీ ట్రైనర్స్ సతీశ్, వెంకటేశ్వర్లు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఓటరు జాబితా సవరణ, నూతన ఓటరు నమోదు, మరణించిన వారి ఓట్ల తొలగింపు తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతి, పోలింగ్ బూత్ సూపర్‌వైజర్లు, పోలింగ్ బూత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లిలో గ్రామ సభ

పెగడపల్లి, డిసెంబర్ 20: పెగడపల్లి గ్రామ సభను బుధవారం స్థానిక పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. సర్పంచ్ మేర్గు శ్రీనివాస్ గ్రామంలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలేని సాగర్‌రావు, సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, కారోబార్ స్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 : మండంలోని డబ్బా గ్రామానికి చెందిన కప్ప గంగారాం తల్లి గంగు ఇటీవల మృతి చెందింది. బుధవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. అలాగే రెండు రోజుల క్రితం మృతి చెందిన పున్నం శ్రీనివాస్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ భూస రాజేశ్వర్, నాయకులు జాన శంకర్, ఓల్లాడపు దేవన్న, కంతం ప్రభాకర్, బోండ్ల రాజరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓటరు జాబితా సవరణపై శిక్షణ

రాయికల్, డిసెంబర్ 20: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఓటర్ల జాబితా సవరణపై బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లకు మాస్టర్ ట్రైనర్స్ కడకుంట్ల అభయ్‌రాజ్, మాచర్ల మహేశ్ శిక్షణ ఇచ్చారు. శిక్షణను రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ పడాల తిరుపతి సందర్శించి ఆరోగ్యకరమైన ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారుల పాత్ర కీలకం అని, ఇంటింటి సర్వే నిర్వహించి 1 జనవరి 2024 వరకు 18 సంవత్సరాల వయసు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంపై బూత్ స్థాయి అధికారులను అభినందించారు. మండల రెవెన్యూ అధికారి ఖయ్యూం మాట్లాడుతూ, తప్పులు లేకుండా ఓటరు జాబితా రూపొందించి, యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐలు కాంతయ్య, పద్మయ్య, సీనియర్ అసిస్టెంట్ రమేశ్ పాల్గొన్నారు.

నల్ల బాడ్జీలతో భారత్ సురక్ష సమితి నిరసన

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20: రాజ్యసభలో విపక్షాల తీరుకు నిరసనగా భారత్ సురక్ష సమితి నాయకులు జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద నల్ల బాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, గాధసూ భూమయ్య, బశెట్టి దుబ్బ రాజం, నారెండుల శ్రీనివాస్, వేముల పోచమల్లు, ఎడమల వెంకన్న, వేముల దేవరాజం, కస్తూరి లక్ష్మారెడ్డి, బొండుకూరి శ్రీనివాస్, సంపత్‌రావు, కొత్తకొండ బాలన్న, బోగ దేవన్న తదితరులు పాల్గొన్నారు.